క్లుప్తంగా

నేడు విద్యుత్‌కు అంతరాయం

హసన్‌పర్తి: చింతగట్టు సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ప్రదీప్‌కుమార్ తెలిపారు. నిరూప్‌తండా ప్రధాన రహదారి నుంచి రైల్వేగేట్ ప్రాంతాల్లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వివరించారు.

పోగొట్టుకున్న బ్యాగు, సర్టిఫికెట్ల అందజేత



వరంగల్ చౌరస్తా: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న సర్టిఫికెట్లు ఉన్న బ్యాగ్‌ను తిరిగి బాధిత విద్యార్థికి ఆదివారం అప్పగించారు. ఆంధ్రప్రదేశ్‌లోని పిడుగురాళ్ల నుంచి హనుమకొండకు ఆర్టీసీ బస్సు వస్తుండగా, మిర్యాలగూడ వద్ద ఎం.వెంకటసాయి బస్సు ఎక్కాడు. బస్సు దిగి వెళ్తూ బస్సులోనే బ్యాగును మరిచిపోయాడు. మొబైల్ నంబర్ ఆధారంగా కాల్ చేసి విద్యార్థికి బ్యాగ్‌తోపాటు సర్టిఫికెట్లను కంట్రోలర్ యుగేందర్, సెక్యూరిటీ గార్డులు భిక్షపతి, ఆవుల విజయ్, కాంట్రాక్టర్ సీతయ్య వరంగల్ బస్టాండ్‌లో అందజేశారు.

ఎంఏ ఇంగ్లిష్ ప్రవేశపరీక్షకు ఉచిత శిక్షణ

విద్యారణ్యపురి: రిటైర్డ్ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంఏ ఇంగ్లిష్ ప్రవేశ పరీక్షకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పులి సారంగపాణి, డాక్టర్ మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు యూనివర్సిటీలకు ఎంఏ ఇంగ్లిష్ ప్రవేశపరీక్ష రాసే అభ్యర్థులకు ఈనెల 26వ తేదీ ఉదయం 10గంటల నుంచి అనుభవజ్ఞులైన అధ్యాపకులతో శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు పూర్తి వివరాలకు డాక్టర్ పుల్లయ్యను (99498 75510) సంప్రదించాలని కోరారు.

బాధిత కుటుంబానికి కాలనీవాసుల చేయూత



కాజీపేట: హనుమకొండ జిల్లా కేంద్రంలోని లోటస్‌కాలనీలో ఇటీవల అనారోగ్య సమస్యలతో మృతి చెందిన పేరం శ్రీనివాస్ కుటుంబానికి కాలనీవాసులు చేయూతనందించారు. ఈమేరకు బాధిత కుటుంబీలకు కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు రూ.30 వేల ఆర్థికసాయాన్ని ఆదివారం సాయంత్రం అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నరెడ్ల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాము వెంకటేశ్వర్లు, మహేశ్వరం గౌరీశంకర్, శ్రీనివాసచారి, మొండ్రాతి గోపాల్, కనకరాజ్, శరత్, దశరథరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిక్ బాక్సర్‌కు సన్మానం



వరంగల్ చౌరస్తా: కిక్ బాక్సింగ్‌లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన వరంగల్ రంగశాయిపేటకు చెందిన క్రీడాకారిణి మార్క సంతోషిని వరంగల్ చౌరస్తాలో శాఫ్ మాజీ డైరెక్టర్ రాజనాల శ్రీహరి ఆదివారం సన్మానించారు. సంతోషికి ఆర్థికంగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కోల గోపాల్, గోరెమియా, పోలెపాక ప్రసాద్, మట్టెవాడ కుమార్ పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

హసన్‌పర్తి: సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గోపాలపురంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దామెర నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా నాగులగం నర్సయ్య, కార్యదర్శిగా తేరాల యుగంధర్, సంయుక్త కార్యదర్శులుగా మచ్చిక నరసింహారామయ్య, చిదురాల సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శిగా కొండబత్తిని రాజేందర్, కార్యవర్గ సభ్యులుగా సాంబయ్య, గోకారపు రాజేందర్, ఉపేంద్రచారి, అనుగం జనార్దన్, హనుమాండ్ల ప్రభాకర్, అర్జున్‌రావు, జి.యాదగిరి ఎన్నికయ్యారు.

మున్నూరుకాపు సంఘం డివిజన్ ఉపాధ్యక్షుడిగా శ్రీధర్



హసన్‌పర్తి: మున్నూరు కాపు సంఘం 66వ డివిజన్ ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వరకాలనీకి చెందిన పట్టెం శ్రీధర్ నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా అధ్యక్షుడు కొత్త దశరథం ఆదివారం ప్రకటించారు. కాగా, తన నియామకానికి సహకరించిన నాయకులకు శ్రీధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మడికొండలో ఆత్మీయ సమ్మేళనం



ఖిలా వరంగల్: మధ్యకోటలో పూర్వ విద్యార్థులు

మడికొండ: మడికొండ జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1981 – 1982లో పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గ్రామంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒక చోట చేరి నాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అప్పటి గణిత ఉపాధ్యాయుడు చెన్నప్పరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రామ్ నర్సింహచారిలను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మద్దెల ఎల్లేష్, మాజీ సర్పంచ్ అక్కపెల్లి ఉపేందర్, మడ్డి రాజారాం, జానపట్ల వినోద్‌కుమార్, కె.కృష్ణారావు, నర్సింగరావు, లక్ష్మణ్‌రావు, సదానందం, బుర్ర రమేష్, బోగి రాంమూర్తి, భూక్య సోమారావు, పెద్ది సతీష్, వాసుదేవ్, రవీందర్, కరుణాకర్‌రెడ్డి, అనిత, స్వరాజ్యలక్ష్మి, ఏ.శోభ, సుబ్బారావు, దార తిరుపతి, బోగి కేదారి, మొట్ల తిరుపతి పాల్గొన్నారు.

ఆరెల్లి బుచ్చయ్య పాఠశాలలో..

ఖిలా వరంగల్: మధ్యకోటలోని వరంగల్ ఆరెల్లి బుచ్చయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1983 – 1984లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలు వారు గుర్తుచేసుకున్నారు. నాటి గురువులు సారుగు ఉపేందర్, అచ్చ అయిలయ్యను సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేందర్, పూర్వ విద్యార్థి జూడో అసోసియేషన్ జాతీయ కోశాధికారి బైరబోయిన కైలాస్ యాదవ్, గుర్రు వెంకటేశ్వర్లు, ఇనుమల మల్లేశం, ఎడ్ల కృష్ణ, అచ్చ జగన్, నలివేల భిక్షపతి, వరప్రసాద్, నరేందరస్వామి, శోభారాణి, చంద్రకళ, శామల, శ్రీదేవి, సుజాత, పద్మ, భాగ్యలక్ష్మి, బండి గీత తదితరులు పాల్గొన్నారు.



సమ్మేళనంలో పాల్గొన్న తెలంగాణ పద్మశాలి ఉద్యోగులు, సన్మాన గ్రహీతలు

పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

హన్మకొండ: హనుమకొండలోని జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పద్మశాలి ఉద్యోగుల సంఘం సొంత భవనానికి చేయూతనిచ్చిన పద్మశాలి ఉద్యోగులను సన్మానించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈగ వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించి మాట్లాడుతూ పద్మశాలి ఉద్యోగులు ఇదే సంఘటిత శక్తిని చాటాలని సూచించారు. సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి మేన శ్రీను, జిల్లా శాఖల బాధ్యులు, సంఘం ప్రముఖులు కోడం రవి ప్రకాష్, వేముల నాగరాజు, కూరపాటి వెంకటనారాయణ, ఆళ్ల రాఘవేందర్, రవి కిరణ్, గొట్టిముక్కల సదానందం, కుసుమ సత్యనారాయణ, తిరందాసు యాదగిరి, శిరందాసు యాదగిరేందర్, శేషగిరి, చిలుక శ్రీనివాస్, పిట్ట ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీలో జైలుకెళ్లిన వారికి సన్మానం



పోరాట వీరులను సన్మానిస్తున్న రాణిరుద్రమ, రావు పద్మ



శివనగర్‌లో సన్మానిస్తున్న సతీష్

హన్మకొండ: 1975లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి జైలుకు వెళ్లి వచ్చిన వారిని బీజేపీ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ హంటర్‌రోడ్డులోని వేద బాంక్వెట్ హాల్‌లో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా నాగపురి రాజమౌళి, రాయిల్ల శ్యాం, చమర్తి ప్రభాకర్‌ను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణిరుద్రమ, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, తదితరులు అభినందించారు.

పోరాట యోధులను స్మరించుకోవాలి

ఖిలా వరంగల్: ఎమర్జెన్సీ సమయంలో మీసా చట్టానికి వ్యతిరేకంగా పోరాడిన యోధులను నేటి తరం యువత స్మరించుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమ సతీష్ సూచించారు. ఎమర్జెన్సీలో పోరాటం చేసిన వీరులను వరంగల్ శివనగర్‌లోని పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రఘునారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా కుసుమ సతీష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఎమర్జెన్సీ విధించి మీసా చట్టాన్ని ఇందిరాగాంధీ అమలు చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాసు శిల్ప, బైరి మురళీకృష్ణ, మీడియా కన్వీనర్ వెంకటేష్, రేణుక, బైరి శ్యాంసుందర్, ఓంప్రకాశ్, కొల్లారియా, తదితరులు పాల్గొన్నారు.

చిందు యక్షగాన కళాకారుడు మూగయ్యకు సన్మానం

కాజీపేట: చిందు యాక్షగానం కళ అంతరించిపోకుండా సజీవంగా ఉంచడానికి కృషి చేస్తున్న కాజీపేట మండలం సోమిడి గ్రామానికి చెందిన గడ్డం మూగయ్యను సకల కళా సాంస్కృతిక మండలి సభ్యులు ఆదివారం సన్మానించారు. చిన్న వయస్సు నుంచే చిందు యాక్షగానంలో వివిధ పాత్రలు పోషిస్తూ సహచర మిత్రులతో కలిసి నేటి వరకూ ప్రదర్శనలిస్తూ పలువురితో మన్ననలు పొందుతున్న మూగయ్యను సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గడ్డం సుధాకర్ అభినందించారు.

చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి

కేయూ క్యాంపస్: విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 26న నిర్వహించనున్న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని సర్కారు నిర్వీర్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయిస్తున్నాయని వాపోయారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ప్రదీప్, కాశీ, సాయి, రమేష్, గణేష్, ప్రవీణ్, మధు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పాఠశాలల బంద్

విద్యారణ్యపురి / హన్మకొండ: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ఈనెల 26న తలపెట్టిన పాఠశాలల బంద్‌ను విజయవంతం చేయాలని ఏబీవీపీ వరంగల్ మహానగర కార్యదర్శి ఆరెపల్లి సుజిత్ పిలుపునిచ్చారు. హనుమకొండలోని ఏబీవీపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ది కాలం అవుతున్నా అనేక పాఠశాలల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయని విమర్శించారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అని చెప్పిన సీఎం కేసీఆర్.. తన హామీని నిలబెట్టుకోలేదని సుజిత్ ఎద్దేవాచేశారు.

అంజన్న ఆలయంలో అభిషేకాలు

కాజీపేట: కాజీపేట 63వ డివిజన్ జూబ్లీమార్కెట్ ఆవరణలోని అభయాంజనేయస్వామి ఆలయంలో దేవతామూర్తులకు ఆదివారం క్షీరాభిషేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన పూజారి జాగర్లపూడి శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో ఆదిగణపతి, అభయాంజనేయ స్వామి, సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేయడంతో పాటు నూతన వస్త్రాలతో అలంకరించారు.

రెగ్యులరైజ్ చేయాలని వినతి

కేయూ క్యాంపస్: యూనివర్సిటీల్లోని పార్ట్‌టైం లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్‌టైం లెక్చరర్ల అసోసియేషన్ బాధ్యులు కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లో విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డిని పలు యూనివర్సిటీల నాయకులు ఆదివారం కలిసి వినతిపత్రం అందజేసినట్లు కేయూ పార్ట్‌టైం లెక్చరర్ల అసోసియేషన్ జనరల్ సోల్తి కిరణ్‌గౌడ్ తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ఖిలా వరంగల్: వరంగల్ తూర్పు అభివృద్ధే తన ధ్యేయమని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో రూ.3,800 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు. ఖిలా వరంగల్ పడమరకోటలో రూ.69 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, శ్మశాన వాటికల అభివృద్ధి పనులకు కార్పొరేటర్ బైరబోయిన ఉమతో కలిసి ఎమ్మెల్యే నరేందర్ ఆదివారం శంకుస్థాపన చేశారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం



రక్తదాతలకు సర్టిఫికెట్లు అందిస్తున్న అతిథులు

హన్మకొండ: రక్తదానం మరొకరికి ప్రాణదానమని 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత అన్నారు. హనుమకొండ ఇందిరానగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో ఇందిరానగర్‌లో రక్తదానం శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వసంత మాట్లాడుతూ ఆరోగ్యవంతులందరూ రక్తదానం చేయొచ్చని సూచించారు. ఈ సందర్భంగా అత్యధిక పర్యాయాలు రక్తదానం చేసిన తాటిపల్లి జనార్దన్ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణ గౌడ్, కోశాధికారి పాపిరెడ్డి, సెంట్రల్ ఈసీ మెంబర్ ఈవీ.శ్రీనివాస్, ఇందిరానగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు రావుల లక్ష్మారెడ్డి, కార్యదర్శి ధన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.


జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కమిటీ ఏర్పాటు



సమావేశమైన ఇళ్ల స్థలాల సాధన కమిటీ సభ్యులు

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యదర్శి జి.మధు అధ్యక్షతన ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఇళ్ల స్థలాల సాధనకు టీయూడబ్ల్యూజే (143) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్.లెనిన్ సమన్వయకర్తగా సిక్స్ మెన్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, టీయూడబ్ల్యూజే(143) హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎం.సుధాకర్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.దయాసాగర్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బి.సదయ్య ఉంటారు. 10 రోజుల్లోగా ఇళ్ల స్థలాలకు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని సిక్స్ మెన్ కమిటీ నిర్ణయించింది. కాకతీయ, ఏకశిల సొసైటీలకు సంబంధించిన సభ్యుల జాబితాను సిక్స్ మెన్ కమిటీకి వెంటనే అందించాలని తీర్మానం చేశారు. రెండు హౌసింగ్ సొసైటీల్లో లేని వర్కింగ్ జర్నలిస్టుల పేర్లతో జాబితాను వెంటనే తయారు చేసి ప్రభుత్వానికి అందించాలని సభ్యులు నిర్ణయించారు. జాబితా రూపొందించడం కోసం పలు పత్రికలు, ఛానళ్లలో పనిచేస్తున్న బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లకు సహాయంగా 15మందితో స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి బి.అమర్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.సుధాకర్, వరంగల్ కార్యదర్శి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఎదుగుదలను చూసి ఓర్వలేకే కుట్రలు



పాదయాత్ర చేస్తున్న రాఘవరెడ్డి, నాయకులు

కాజీపేట: కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో నానాటికి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రహస్య ఒప్పందం చేసుకుని కుట్ర రాజకీయాలకు పాల్పడుతున్నాయని డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి విమర్శించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 49వ డివిజన్‌లో ఇంటింటికి కాంగ్రెస్ పేరుతో ఆదివారం సాయంత్రం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్లడ్ క్యాన్సర్లను నయం చేయొచ్చు



మాట్లాడుతున్న డాక్టర్ గణేష్ జైషేత్వార్

హన్మకొండ చౌరస్తా: బ్లడ్ క్యాన్సర్లను పూర్తిగా నయం చేయడంతో పాటు వ్యాధిగ్రస్తులకు సాధారణ జీవితాన్ని అందజేయడం సాధ్యమేనని హైదరాబాద్ సోమాజిగూడలోని యశోద ఆస్పత్రి బీఎంటీ శాఖ చీఫ్ హెమటాలజిస్ట్ డాక్టర్ గణేష్ జైషేత్వార్ అన్నారు. క్యాన్సర్ మాసోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని అశోకా హోటల్‌లో బ్లడ్ క్యాన్సర్‌ను జయించిన వారితో కలిసి ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గణేష్ జైషేత్వార్ మాట్లాడుతూ బ్లడ్ క్యాన్సర్ అంటే రక్తం, ఎముక మజ్జ లేదా శోషరస వ్యవస్థను ప్రభావితం చేస్తుందని వివరించారు. దేశంలో ప్రతీ 7సెకన్లకు ఒక కొత్త క్యాన్సర్ కేసు నిర్ధారణ అవుతోందని, 20 సెకన్లకు ఒకరు బ్లడ్ క్యాన్సర్‌తో చనిపోతున్నారని తెలిపారు. ఈ సంవత్సరం ప్రపంచ బ్లడ్ క్యాన్సర్ థీమ్ 'నేటి నిర్ధారణ, రేపటి ఆశ' అని పేర్కొన్నారు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం వల్ల వ్యాధిని పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువ అని వివరించారు.

నాణ్యమైన వైద్యసేవలు అభినందనీయం



మాట్లాడుతున్న మంత్రి దయాకర్‌రావు

హన్మకొండ చౌరస్తా: అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన వైద్య సేవలందించడం అభినందనీయమని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. హనుమకొండ కాకతీయ కాలనీలోని శరత్ మాక్సివిజన్ ఐ ఆస్పత్రి 30వ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంటౌరా విజన్ లాసిక్ స్మైల్, మయోపియా క్లినిక్‌లను మంతిర ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మ్యాక్సివిజన్ ఐ హాస్పిటల్ గ్రూప్స్ చైర్మన్ జీఎస్‌కే వేలు, మేనేజింగ్ పార్టనర్లు డాక్టర్ శరత్, సీఈఓ వీఎస్.సుధీర్, సీనియర్ రిఫ్రెక్టివ్ సర్జన్ అన్నపూర్ణ పాల్గొన్నారు.

ఐక్యతతో పద్మశాలి సంఘం అభివృద్ధి



ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మేయర్, ఎమ్మెల్యే

హసన్‌పర్తి: ఐక్యతతో పద్మశాలి సంఘం అభివృద్ధి సాధ్యమని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. హసన్‌పర్తి పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో కలిసి సంఘం అధ్యక్షుడు కేదాసి రాకేష్, ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి దీప్‌రాజు, కార్యవర్గ సభ్యులతో మేయర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే రమేష్ మాట్లాడుతూ పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్ శివకుమార్, పద్మశాలి సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు బి.ఆనందం, ఉపాధ్యక్షుడు దీకొండ భిక్షపతి, సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు మాటేటి రవీందర్, సలహాదారుడు వెంకటేశ్వర్లు, మార్కండేయ దేవస్థాన కమిటీ చైర్మన్ సట్కూరి సంతోష్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

మడికొండ: అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతీఒక్కరు కృషి చేయాలని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పిలుపునిచ్చారు. 46వ డివిజన్ రాంపూర్‌లో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే రాజయ్య ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం, రాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో అంబేడ్కర్ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు మునిగాల వెంకటయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మునిగాల సరోజన, మాజీ డీఎస్పీ మునిగాల విలియం, ధర్మసాగర్ ఇన్‌స్పెక్టర్ ఒంటేరు రమేష్, తెలంగాణ రాష్ట్ర అంబేడ్కర్ సంఘం వ్యవస్థాపకుడు కేబీ.రాజు, అంబేడ్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్.అయిలయ్య, ఉపాధ్యక్షుడు మిద్దెపాక ఎల్లయ్య, రాంపూర్ గ్రామ అంబేడ్కర్ సంఘం గౌరవ అధ్యక్షుడు తప్పెట సారయ్య పాల్గొన్నారు.

సేవాగుణం ఆర్యవైశ్యుల సొంతం



మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

వరంగల్ చౌరస్తా: ఆర్యవైశ్యులు సేవాగుణం కలిగి ఉంటారని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ పాత బీటుబజార్ మేదరివాడలో ఆర్యవైశ్య మిత్ర బృందం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కంప్యూటర్‌లో ఉచిత శిక్షణ తీసుకున్న విద్యార్థులు, మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం గోరింటాకు సంబరాల్లో 200మంది మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మిత్ర బృందం ప్రతినిధులు పాల మురళీధర్, అల్లాడి బద్రి, పల్ల పరమేశ్వర్, రాంప్రసాద్, పాల సత్యనారాయణ, కరుణాకర్, అడ్డగుడి సతీష్, పబ్బతి సత్యనారాయణ, పప్పా సంపత్, చిన్నాల సురేష్, నీరుమళ్ల ఆంజనేయులు, యాద రవికుమార్, సోమ అశోక్, హరి, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు పాటుపడదాం



పబ్లిక్‌గార్డెన్‌లో అసోసియేషన్ బాధ్యులు, సభ్యులు

విద్యారణ్యపురి: పర్యావరణ పరిరక్షణకు సైకిల్‌పై ప్రయాణిద్దామని సైకిల్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా గోపాల్‌రెడ్డి అన్నారు. హనుమకొండలోని పబ్లిక్‌గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన సైకిల్ వాకర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం సైకిల్ వాకర్స్ అందరు కలిసి సైకిల్‌పై పెద్దమ్మగడ్డ ద్వారా హనుమాన్ జంక్షన్ దగ్గరలోని గోశాలను సందర్శించారు. గోవులలో ముఖ్యమైన కపిల గోవును సైకిల్‌వాకర్స్ సభ్యుడు డాక్టర్ సాంబమూర్తి గోశాలకు గోదానం చేశారని గోపాల్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సైకిల్ వాకర్స్ అసోసియేషన్ బాధ్యులు అనంత్, రమేష్, రాములు, నరసయ్య, సాంబమూర్తి, భిక్షపతి, రాజు, రాజమౌళి, ప్రసాద్, శేఖర్ గౌడ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలి



హన్మకొండ: మాట్లాడుతున్న కొత్తగట్టు శ్రీనివాస్



నయీంనగర్: మాట్లాడుతున్న జగదీశ్వర్‌ప్రసాద్

హన్మకొండ: ముదిరాజ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని పదవి నుంచి బహిష్కరించాలని ముదిరాజ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (మెపా) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హనుమకొండ ఎన్జీవోస్ కాలనీలోని మెపా కేంద్ర కార్యాలయంలో మెపా రాష్ట్ర కమిటీ అత్యవసర సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ ముదిరాజ్‌లపై చేసిన వ్యాఖ్యలను కౌశిక్‌రెడ్డి ఉపసంహరించుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని సూచించారు. బీసీ కమిషన్ ఈ సంఘటనను సుమోటోగా స్వీకరించి కౌశిక్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రేగుల మొగిలి, నాయకులు పెండెం మధుసూదన్, గుళ్ల సత్తయ్య, భూమా భిక్షపతి, మల్లిక్, రమేష్, పోతిరెడ్డి సత్తయ్య, పోలు పరమేశ్వర్, నీరటి రాజు, నరేష్ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

నయీంనగర్: ముదిరాజ్ జాతిపట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ రావుల జగదీశ్వర్ ప్రసాద్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. కేయూసీ రోడ్డులోని కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని సూచించారు. సమావేశంలో సంఘం నాయకులు రాజమల్లయ్య, దారబోయిన సతీష్, కాట కుమారస్వామి, గుండా కుమార్, హంస భద్రయ్య, పి.రాజేందర్, రవిశంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సంఘం సభ్యులు

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

హసన్‌పర్తి: ముదిరాజ్ కులస్తులపై ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ముదిరాజ్‌లు రోడ్డెక్కారు. ఈమేరకు హసన్‌పర్తి సెంటర్‌లో ఆదివారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శీలం పృథ్వీరాజ్, మాజీ అధ్యక్షుడు పిట్టల కుమారస్వామి మాట్లాడుతూ ముదిరాజ్‌లకు ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పెద్దమ్మ శ్రీనివాస్, నాయకులు పెద్దమ్మ నర్సింహరాములు, పెద్దమ్మ శ్రీనివాస్, కుక్కల జ్ఞానేశ్వర్, శీలం గణేష్, ముదిరాజ్ కులసంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.